ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 09.08.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. మన దేశంలో వార్షిక రక్షణ ఉత్పత్తి గత సంవత్సరం రికార్డు స్థాయిలో లక్షా 51 వేల కోట్లకు చేరుకుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలియచేసింది.
2. ఆసియాలోనే అతి పొడవైన సరుకు రవాణ రైలుని విజయవంతంగా ప్రయోగార్థం నడిపి భారతీయ రైల్వే మరొక మైలురాయిని సాధించింది. .
3. ఈరోజు క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోది దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను గుర్తు చేసుకున్నారు.
4. రాష్ట్రపతి, ప్రధానమంత్రి ఈ రోజు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు.

**DEFENCE PRODUCTION MILESTONE:**

2024-25 ఆర్థిక సంవత్సరంలో వార్షిక రక్షణ ఉత్పత్తి రికార్డు స్థాయిలో 1 లక్షా 51 వేల కోట్ల రూపాయలకు పెరిగింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో 1 లక్షా 27 వేల కోట్ల రూపాయల ఉత్పత్తితో పోలిస్తే ఇది 18% ఎక్కువ అని రక్షణ మంత్రిత్వ శాఖ తెలియజే సింది. ఇది మన రక్షణ పారిశ్రామిక వ్యవస్థను బలోపేతం చేస్తుందనడానికి స్పష్టమైన సూచన అని రక్షణ మంత్రి రా జ్ నాథ్ సింగ్ అన్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ మంత్రిత్వ శాఖలోని రక్షణ కొనుగోళ్ళ విభాగం ఇతర భాగస్వాములకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**NSD**

**CABINET BRIEFING:**

ప్రధానమంత్రి ఉజ్వల యోజన వినియోగదారులకు లక్షిత సబ్సిడీల ను 2025-26 సంవత్సరానికి కూడా కొనసాగించాలని కేంద్ర కాబినెట్ నిర్ణయించింది. 12 వేల కోట్ల అంచనా వ్యయంతో ఈ సబ్సిడీలు కొనసాగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించినట్లు సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో విలేకర్లకు చెప్పారు . 10 కోట్ల 33 లక్షల ఇళ్ళను ఈ పథకం కింద గుర్తించాలని ప్రభుత్వం 14.2 కిలో గ్రాముల సిలిండర్ కు ఏడాదికి తొమ్మిది రీఫిల్స్ వరకు లక్షిత సబ్సిడీ కింద 300 రూపాయల చొప్పున ప్రభుత్వం ఇవ్వనుంది. మూడు ప్రభుత్వ రంగ మార్కెటింగ్

సంస్థలైన ఇండియన్ ఆయిల్ , భారత్ పెట్రోలియం , హిందుస్తాన్ పెట్రోలియం సంస్థలకు 30 వేల కోట్ల రూపాయలకు ప్రభుత్వం పరిహారాన్ని కూడా ఆమోదించింది. వంట గ్యాస్ అమ్మకాలపై సబ్సిడీల కారణంగా చమురు సంస్థలకు జరిగే నష్టాన్ని పూడ్చేందుకు పరిహరి చెల్లించాలని క్యాబినెట్ నిర్ణయించింది. పరిహారం చెల్లింపు బాధ్యత పెట్రోలియం ఖనిజవాయు మంత్రిత్వ శాఖ అని ఈ పరిహారాన్ని 12 వాయిదాలు చెల్లిస్తారని మంత్రి తెలియజేశారు. భౌగోళికంగా ఇంధన మార్కెట్లలో ఉండే ఒడిదుడుకుల నుంచి వినియోగదారులను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అదే సమయంలో మార్కెటింగ్ కంపెనీల ఆర్థిక స్థితిగతులను కూడా కాపాడే లక్ష్యంతో ఈ చర్య తీసుకున్నామని ఆయన చెప్పారు.

<u>బైట్ ... అశ్విని వైష్ణవ్</u>

NSD

**INDIAN RAILWAY**

ఆసియాలోనే అతి పొడవైన సరుకు రవాణా రైలు రుద్రాస్త్ర ను ప్రయోగార్థం విజయవంతంగా నడిపించి భారతీయ రైల్వేలు కొత్త మైలురాయిని అతిక్రమించాయి . ఉత్తరప్రదేశ్ లోని చందోలీలో గంజ్ క్వాజా రైల్వే స్టేషన్ నుంచి జార్ఖండ్ లోని గడవ వరకు 209 కిలోమీటర్ల దూరం మేరకు ఈ రైలు నడిపించారు. గంటకి 40 కిలోమీటర్ల వేగంతో ఈ రైలు ఐదు గంటల పది నిమిషాల్లో ఈ దూరాన్ని చేరుకుంది . ట్రైన్ వీడియోను రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ షేర్ చేసుకున్నారు. నాలుగున్నర కిలోమీటర్లు పొడవైన ఈ సరుకు రవాణా రైలును ఇప్పుడు ధన్బాద్ డివిజన్లో తూర్పు , మధ్య రైల్వే కి చెందిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ డిబిషన్కు పంపుతామని, పరితగతిన సరుకుల లోడింగ్ రవాణా జరిపేందుకు ఇక ఈ రైలు ఉపయోగంలోకి వస్తుందని డివిషనల్ రైల్వే మేనేజర్ ఉదయ్ సింగ్ మీనా తెలియచేశారు.

NSD

**RAILWAYS RETURN JOURNEY**:

రైలు ప్రయాణంలో ఒకేసారి రిటర్న్ జర్నీ టికెట్లు బుక్ చేసుకునే ప్రయాణికులకు 20% డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని రైల్వే శాఖ ప్రకటించింది . రౌండ్కే పజీ పథకాన్ని అమలు చేయాలని టిక్కెట్లు రాకపోకలకి ఒకేసారి ఒకే ప్రయాణికులకు బుకింగ్ చేస్తే 20% డిస్కౌంట్ ఇవ్వనున్నామని రైల్వే శాఖ ప్రకటించింది . ఈ పథకం కింద బుక్ చేసిన టికెట్లకు రిఫండ్ అనుమతించరు ఈ నెల 14వ తేదీ నుంచి అక్టోబర్ 13వ తేదీ వరకు అడ్వాన్స్ రిజర్వేషన్ కాలానికి ఈ పథకాన్ని అమలు చేస్తారు.

**NSD**

**J&K – ENCOUNTER:**

జమ్మూ కాశ్మీర్లో దక్షిణ కాశ్మీర్లోని కుల్గాం జిల్లాలో అఖల్ అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఉగ్రవాద వ్యతిరేక చర్యలో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు సైనిక జవాన్లు గాయాల కారణంగా మరణించారు . తొమ్మిదవ రోజున కొనసాగుతోంది. గత శుక్రవారం సాయంత్రం ప్రారంభమైన ఎదురు కాల్పులు ఈ సై నికులు మరణించారని వారిని లాన్స్ నాయక్ , ప్రీత్ పాల్ సింగ్ , సిపాయి హర్మేందర్ సింగ్ గా గుర్తించామని కోర్ సైనిక ప్రతినిధి తెలియజేశారు. ఉగ్రవాద వ్యతిరేక చర్యలో పాల్గొని దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఆయన నివాళి అర్పించారు. ఘటన స్థలంలో భారీగా పేలుళ్లు కాల్పులు కొనసాగాయని అనుమానితులు దాగి ఉన్న ప్రదేశాన్ని భద్రతా దళాలు చుట్టుముటాయని ఉగ్రవాదులు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారని అధికారులు తెలియజేశారు.

NSD

QUIT INDIA-PM:

ఈరోజు క్విట్ ఇండియా వార్షికోత్సవం సందర్భంగా ఈ ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్మరించుకొని కృతజ్ఞత భావం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ స్ఫూర్తిదాయకమైన నాయకత్వంలో ఈ ఉద్యమం కొనసాగిందని దేశ వ్యాప్తంగా వారు రగిలించిన స్వాతంత్ర కాంక్ష అసంఖ్యాకమైన ప్రజలను సమైక్యం చేసి ఉద్యమానికి ఊపిరిచ్చిందని ప్రధానమంత్రి తన సందేశంలో పేర్కొన్నారు.

NSD

**RAKHI:**

అన్నా చెల్లెళ్ల బంధానికి ప్రతికైన రక్షాబంధన్ పండుగను ఈరోజు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు . ఈ సందర్భంగా అక్కా చెల్లెలు తమ సోదరులకు వారి సౌభాగ్యం ఆరోగ్యం శ్రేయస్సు కోరుతూ రాఖి కడతారు . బదులుగా సోదరులు తమ అక్కచెల్లెళ్లకు బహుమానాలు ఇచ్చి వారిని కాపాడి మద్దతు ఇస్తామని వాగ్దానం చేస్తారు. రాఖీ పండుగ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుభాకాంక్షలు తెలియజేశారు . రక్షాబంధన్ సోదర, సోదరీమణుల మధ్య పరస్పర ప్రేమ , విశ్వాసానికి సంకేతమని ఆమె తన సందేశంలో పేర్కొన్నారు . సమాజంలో సామరస్యాన్ని సమైక్యత భావాన్ని ఈ పండుగ పెంపొందిస్తుందని అంటూ మనదేశంలో సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించేందుకు ఇదొక అవకాశం అని నైతిక విలువలను కాపాడి మహిళల హక్కులు కాపాడే వారిని గౌరవించేలాగా ప్రతి ఒక్కరి కృత నృత్యాన్ని బలోపేతం చేసేందుకు ఇది అవకాశం అని రాష్ట్రపతి అన్నారు . సౌభాగ్యవంతమైన దేశాన్ని నిర్మించడం ద్వారా మహిళలు సురక్షితంగా ఉండి దేశ అభివృద్ధికి కృషి చేసేలాగా ఈ పండుగ దోహదం చేస్తుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు.

NSD

**PM SANSKRIT DAY**:

ఈరోజు ప్రపంచ సంస్కృత దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలియజేశారు . శ్రావణ పౌర్ణమి నాడు ఈ దినోత్సవం జరుపుకుంటారు. సంస్కృత భాష కాలాతీతమైన విజ్ఞానమని ఈ భాషను నేర్చుకోవడం ద్వారా వివిధ రంగాల్లో సత్ఫలితాలు సాధించవచ్చునని ఆయన అన్నారు. గత దశాబ్ద కాలంలో సంస్కృత భాషకు మరింత ప్రజాదరణ పెంచేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని , కేంద్రీయ , సంస్కృత విశ్వావిద్యాలయాల ఏర్పాటు సంస్కృత అధ్యయన కేంద్రాల ఏర్పాటు సంస్కృత పండితులకు గ్రాంట్లు ఇవ్వడం జ్ఞాన భారతం మిషన్ ను మాన్యు స్క్రిప్ట్స్ డిజిటీకరణ కోసం చేపట్టినట్లు ప్రధానమంత్రి చెప్పారు, దీనివల్ల సంఖ్యాకులైన విద్యార్థులు పరిశోధకులకు ప్రయోజనం కలిగింది.

NSD

**UTTARAKHAND**

ఉత్తరాఖండ్ లోని ఉత్తర కాశీ జిల్లాలో ధారాలి ప్రాంతంలో విధ్వంసం జరిగిన చోట సహాయ రక్షణ చర్యలు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయి . కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ఈ సహాయ రక్షణ చర్యల్లో పాల్గొంటున్నాయి. బాధితులకు సహాయం అందించడంతో పాటు కనిపించకుండా పోయిన వారి కోసం గాలింపు, మౌలిక వసతుల పునరుద్ధరణ మొదలైనవి చేపడుతున్నారు. సైన్యం జాతీయ విపత్తుల నిర్వహణ దనం రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం , పోలీసులు , స్థానిక పాలన యంత్రంగా సహాయ రక్షణ చర్యల్లో పాల్గొంటున్నాయి.

NSD

**IMD**

ఈరోజు అరుణాచల్ ప్రదేశ్ లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం కురుస్తుందని భారత వాతావరణ శాఖ తెలియజేసింది. ఆంధ్రప్రదేశ్, బీహార్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, మధ్యప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్లోని హిమాలయ సానువుల దిగువ ప్రాంతం , తమిళనాడు , పుదుచ్చేరి , కారైకల్ , తెలంగాణ , ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఈశాన్య ప్రాంతాల్లో కూడా రానున్న రెండు , మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి.

NSD

**US PRESIDENT**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అలస్కాలో ఈ నెల 15వ తేదీన కలుసుకోనున్నారు. డోనాల్డ్ ట్రంప్ నిన్న రాత్రి సోషల్ మీడియాలో ఈ విషయం తెలియజేశారు . జనవరిలో అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అమెరికా అధ్యక్షుడు రష్యా అధ్యక్షుడిని వ్యక్తిగతంగా కలుసుకోలేదు. గత దశాబ్ద కాలంలో పుతిన్ అమెరికా సందర్శించడం ఇదే మొదటిసారి కానున్నది.

NSD

**GAURAV DP-I 09.08.2025**

**DEFENCE PRODUCTION MILESTONE**

The annual defence production has soared to an all-time high figure of one lakh 51 thousand crore rupees in the financial year 2024-25. The milestone represents a robust 18 percent growth over the previous fiscal's output of one lakh 27 thousand crore rupees. Lauding the milestone, Defence Minister Rajnath Singh hailed it is a clear indicator of strengthening defence industrial base. In a social media post, the Minister also commended the Defence Ministry's Department of Defence Production and other stakeholders.

**<><>BHANU/1137 HRS**

**GAURAV DP-I 09.08.2025**

**RAILWAYS RETURN JOURNEY**

Railways has decided to implement a round trip package scheme under which a 20 percent discount will be given to passengers on return journeys. The Ministry of Railways, in a statement said that under the scheme rebates will be applicable when tickets are booked for both onwards and return journeys for the same set of passengers. The Ministry added that no refund of fare will be permissible for the tickets booked under this scheme. Bookings under the scheme will start from the 14th of this month for the advance reservation period date of 13th October. Further, advance reservation period of 60 days will not be applicable while booking return journey tickets.

**<><>PRIYA/BHANU/1049 HRS**

**INDIAN RAILWAY**

Indian Railway has achieved a new milestone by successfully conducting a trial run of Asia's largest freight train Rudrastra. The trial run was conducted from the Ganjkhwaja railway station in Chandauli, Uttar Pradesh to Garhwa in Jharkhand covering a distance of 209 km in 5 hours 10 minutes at an average speed of 40.5 km per hour. Railway Minister Ashwini Vaishnaw has shared a video of the trial run. Divisional Railway Manager (DRM) Uday Singh Meena said that the 4.5-km long freight train will now be sent from Pandit Deendayal Upadhyaya Division (DDU) of East Central Railway to Dhanbad Division for quick loading and transportation of goods.

**GAURAV DP-I 09.08.2025**

**PM SANSKRIT DAY**

Prime Minister Narendra Modi has extended his greetings on World Sanskrit Day which falls on the occasion of Shravan Poornima. In a social media post, Mr Modi wrote, Sanskrit is a timeless source of knowledge and expression and its impact can be found across sectors. He added that over the last decade, the government has undertaken many efforts to make Sanskrit popular which include setting up Central Sanskrit Universities, Sanskrit Learning Centres, providing grants to Sanskrit scholars and the Gyan Bharatam Mission to digitise manuscripts. The Prime Minister asserted that this has benefitted countless students and researchers. Mr Modi also said this day is an occasion to appreciate the effort of every person around the world who is learning and popularising Sanskrit.

**<><>BHANU/1024 HRS**

**GAURAV DP-I 09.08.2025**

**PM-QUIT INDIA MOVEMENT**

Prime Minister Narendra Modi remembered and expressed gratitude to all those brave people who took part in the Quit India Movement, under the inspiring leadership of Mahatma Gandhi. In a social media post, Mr. Modi said that the courage of those people lit a spark of patriotism that united countless people in the quest for freedom.

**PRIYA/0922 HRS**

**GAURAV::KAVITA**

**DP-I 09.08.2025**

**J&K - ENCOUNTER**

In Jammu & Kashmir, two Army jawans, who were critically injured in the ongoing Anti Terror Operation in Akhal forest area of south Kashmir’s Kulgam district, have succumbed to their injuries as the operation entered its ninth day today. The gunfight had begun last Friday evening. An Army Spokesperson from Srinagar based Chinar Corps, on its X handle identified the slain soldiers as Lance Naik Pritpal Singh and Sepoy Harminder Singh while paying befitting tributes to the bravehearts who offered supreme sacrifice in the line of duty.

Police sources said the intense explosions and intermittent firing continued last night from the encounter site, as security forces tightened the cordon around the suspected places in the area. Drone surveillance and additional reinforcements have been deployed to cover the difficult forest terrain. They said the extended duration of the operation indicates the presence of multiple terrorists who are offering stiff resistance.

Officials said that the operation remains in progress, with additional troops deployed to prevent any escape. The area continues to be under a strict cordon as forces attempt to neutralise the terrorists. Pertinently, the police sources have already informed that three unidentified terrorists have been killed so far in the ongoing operation. Further details are awaited.

**<>TARIQ RATHER/ SRINAGAR / MAIL/ 1140 HRS**

In Uttarakhand, relief and rescue operations are in full swing in the disaster-affected Dharali-Harsil area of Uttarkashi district. Central and state government agencies are engaged in providing relief to the affected as well as searching for missing people and restoring basic amenities. Meanwhile, with the cooperation of the Army, NDRF, SDRF, police and local administration, the rescue operation of pilgrims and local citizens stranded in the disaster-affected areas is going on.

<><><>

India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall in parts of Arunachal Pradesh today. Places over Andhra Pradesh, Bihar, Himachal Pradesh, Jammu and Kashmir, Madhya Pradesh, Odisha, Sub Himalayan West Bengal, Tamil Nadu, Puducherry, Karaikal, Telangana, Uttar Pradesh, Uttarakhand and north-eastern region are also expected to witness heavy rainfall during the next 2-3 days.

<><><>

US President Donald Trump and Russian President Vladimir Putin will meet on August 15 in Alaska to discuss Russia-Ukraine conflict. This was disclosed by Trump in a social media post on Truth Social last night. Trump has not met with Putin in person since returning to the White House in January. Putin's trip to Alaska will be his first to the US in a decade. The last time Russian leader was in the US was for a meeting with President Barack Obama at UN General Assembly in New York in September 2015.